# రాయలసీమ జానపద వాద్యం - ఉరుము

—డా. చిగిచర్ల కృష్ణారెడ్డి

అనంతపురం, కర్నూలు, కడప, చిత్తూరు జిల్లాలను కలిపి రాయలసీమగా పిలుస్తున్నాం. ఒకనాడు రేనాటి సీమగా పిలిచేవారు. ఒక్కొక్క జిల్లాలో ఒక్కో ప్రత్యేకమైన జానపద నృత్యం, వాద్యాలున్నాయి. ముఖ్యంగా సీమలోని కర్నూలు జిల్లాలో గొరవయ్యల నృత్యం, చిత్తూరు జిల్లాలో వీధినాటకం, కడపలో చెక్క భజన, అనంతపురంలో ఉరుముల నృత్యం ప్రత్యేకమైనవి. ఉరుము వాద్య చరిత్ర, పుట్టుకను గురించి వివరించుట ఈ వ్యాసోద్దేశ్యం. జానపద వాద్యాలు అనేక రకాలు. వాటిలో మట్టి వాద్యాలు, చర్మవాద్యాలు, గాలి వాద్యాలు, తీగవాద్యాలు, లోహ వాద్యాలు మొ.వి. చర్మవాద్యాలలో ఒకటి 'ఉరుము'. ఆకాశంలో ఉరిమే ఉరుము (మేఘ గర్జన) శబ్దానికనుగుణంగా ఉంటుంది. ఆకాశంలో మేఘగర్జన శబ్దం పుట్టినపుడు మన శరీర అవయువాల కంపనం ఎలా ఉంటుందో ఈ ఉరుము వాద్య శబ్దం అలాగే ఉంటుంది. ఆకాశంలో ఉరుములు, మెరుపులు వస్తే అడవిలోని నెమలి నృత్యం చేస్తుంది. ప్రకృతి సిద్ధం. అలాగే మానవుడు మేఘ గర్జన శబ్దాన్ని ఉరుము వాద్యంలో వాయిస్తాడు. ఉరుమును కంచుతో డ్రమ్ములాగా చేస్తారు. రెండువైపులా మేక చర్మాన్ని అమర్చుతారు. కుడివైపు 'డప్ డప్' అనే శబ్దం, ఎడమవైపు 'బూర్ బూర్' అనే శబ్దం పుట్టిస్తారు. ఉరుమును పొట్టపై ఉండేలా తాడుతో వీపు భాగానికి తగిలించుకుంటారు. నృత్యం



చేసేటప్పుడు పాటలు పాడరు. కానీ పాటలు పాడే సమయంలో ఉరుమును కుడిచేతి పుల్లతో మాత్రం కొడతారు. ఉరుమును కొడుతుండగా కుంచెల నృత్యం చేస్తారు. నెమలి ఈకలు పరకలాగా తయారు చేసుకొని రెండు చేతులతో తలపై పెట్టుకుంటారు. (నెమళ్ళులాగా). నెమళ్ళులాగా అడుగులు వేస్తారు. ఉరుమును కొట్టేవారు ఉరుములోళ్లు. మాలకులంలో ఒక తెగ. నిష్ఠలతో ఉంటారు. కాలికి చెప్పులు తొడగరు, ఈతకాయలు తినరు, ఈతచాపలపై పడుకోరు, గ్రామదేవతలైన గంగమ్మ, బావమ్మయ్య, అక్కడి దేవతలు వీరనారాయణ స్వామి, పోతలయ్య గుళ్ళ దగ్గర పూజారికి పూనకం తెప్పించటానికి పరాకు చెప్పే, మేలుకొలుపు పాటలు పాడతారు. అనంతపురం జిల్లాలో మాత్రం ఈ ఉరుము వాద్యం ఈనాటికి అడుగంటి పోకుండా కొంతమంది కళాకారులు కాపాడుతున్నారు. ముఖ్యంగా ధర్మవరం మండలంలో సుబ్బారావు పేట, ధర్మవరం, తుమ్మల, గొట్లూరు, బత్తలపల్లె మండలంలో ముష్టూరు, నార్పల మండలంలో గూగూడు, ముదిగుబ్బమండలంలో కొమ్మారు పల్లె, జొంజటిలింగాయ పల్లె, ఆత్మకూరు గ్రామాలలో ఈనాటికి కళాకారులు ఉన్నారు. ఈ ఉరుములు, కుంచెల నృత్యం ప్రతి సంవత్సరం తొలి ఏకాదశి పండుగనాడు, గంగమ్మ స్వామి, మెరమణితో ఉరుములు, కుంచెండ్లు, కావండ్లతో ప్రదర్శనలుంటాయి. ఈ ప్రదర్శన ధర్మవరం మండలం సుబ్బారావు పేట గ్రామంలో ప్రతి ఏడాది ఉత్సవం ఉదయం నుంచీ రాత్రి తెల్లవార్లు ఈ మెరమణి ఉంటుంది. ఈ కళాకారులు అనేకమైన పాటలు, కథాగేయాలు పాడతారు.

(వచ్చే సంచికలో ఉరుము పాటలు)


**విజయలక్ష్మి**

స్టూడియో వీడియో

విజయవాడ రోడ్, రాధిక థియేటర్ ప్రక్కన,
మచిలీపట్నం - 521 001 ఫోన్: 21481

వివాహాది శుభకార్యముల వీడియో క్యాసెట్లను
**CD** లోకి మార్చి ఇవ్వబడును

మా ప్రత్యేకతలు

వీడియో మిక్సింగ్ — ఆడియో డబ్బింగ్
కంప్యూటర్ టైటిల్స్ — ఎడిటింగ్ యాడ్ మేకింగ్